సూర్య
www.suryaa.com
రంగారెడ్డి - వికారాబాద్ మేడ్చల్
సోమవారం 27 మే 2024
పేజీలు : 8


## క్రీడల్లో ఆత్మవిశ్వాసంతో రాణించాలి

**- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**




షాద్‌నగర్, మేజర్ న్యూస్ (మే 26): క్రీడాకారులు క్రీడల్లో ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఫరూఖ్‌నగర్ మండలం బూర్గుల గ్రామంలో గత 25రోజులుగా నిర్వహించి బూర్గుల ప్రీమియర్ లీగ్ విజేతకు ఎమ్మెల్యే బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని యువతలో అద్భుతమైన ప్రతి దాగి ఉంటుందని, పట్టుదలతో రాణిస్తే విజయం సాధిస్తారన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు ముందుంటుందన్నారు. చిన్న చిన్నోళ్ల జంగమ్మ జ్ఞాపకార్థం నిర్వహించిన బూర్గుల ప్రీమియర్ లీగ్‌లో 54జట్లు పాల్గొనడం శుభ పరిణామమని, భవిష్యత్తులో మరిన్ని జట్లు త యారవ్వాలన్నారు. అనంతరం విజేత జట్టుకు రూ.80వేలు, రన్నర్ జట్టుకు రూ.40వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, మాజీ సర్పంచ్ అరుణ శివకుమార్, చల్లా శ్రీకాంత్‌రెడ్డి, బాల్‌రాజ్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

### అంబేద్కర్ లేని జీవితం

## భారతదేశంలో ఊహించుకోలేం

**121 వారం జ్ఞానమాలకు ముఖ్య అతిథి హాజరైన నూకలగూడెం సత్తిరెడ్డి**



కీసర,మేజర్ న్యూస్:కీసర మండల అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జ్ఞానమాల కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఆదివారం మండల అంబేత్కర్ సంఘం అధ్యక్షులు కొమ్ము సుదర్శన్, ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో జరిగిన 121 వ వారం జ్ఞానమాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సాయిరాం పౌల్ట్రీ ఫార్మ్స్ అధినేత నూకల గూడెం సత్తిరెడ్డి ఆయన తనయుడు చిన్నపరెడ్డిలు హాజరై బాబాసాహెబ్ విగ్రహానికి పూలమాలతో ఘనంగా నివాళులు సమర్పించి జై భీమ్ నినాదాలు చేశారు. నేడు సమాజంలో హక్కులు పొందుతూ దేశంలో ప్రజలు జీవిస్తున్నారంటే కారణం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బిక్షేనన్ని తెలియజేశారు. అంబేద్కర్ ఆశయాలు సాధించాలంటే ప్రతి ఒక్కరు అభ్యసించాలని చదువుకున్నప్పుడే ఉన్నత స్థాయిలో ఉంటారని అన్నారు అంబేద్కర్ సంఘం జ్ఞానమాల కార్యక్రమం నిర్వహి స్తుందంటే సంఘం కృషి ఎంతుందో అర్థం అవుతుందన్నారు. కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జలాల్పురం సుధాకర్ రెడ్డి బోగారం ఎంపిటిసి సింగిరెడ్డి వెంకటరెడ్డి మండల బిజెపి నాయకులు నల్ల వెంకటరెడ్డి, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రామిడి విజయ్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ జర్నలిస్ట్ యూనియన్ జనరల్ సెక్రెటరీ కర్రె గణేష్, మాజీ ఎంపీటీసీ కుమ్మరి ఆంజనేయులు, 108 రవి, మండల అంబెద్కర్ సంఘం ఉపాధ్యక్షుడు పర్నంది వేణుగోపాల్, కోశాధికారి కానుకుంట్ల శ్యాం కుమార్, సంయుక్త కార్యదర్శి గంగి సుధాకర్, సంతోష్, కట్ట శంకరయ్య, బత్తుల ఆంజనేయులు, మండల సీనియర్ నాయకులు రొండ్ల కృష్ణ, గోక బాలకృష్ణ, రామరం రమేష్, నూకలగూడెం భూపాల్ రెడ్డి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## గువ్వల మైసమ్మకు మొక్కులు తీర్చుకున్న కాంగ్రెస్ నాయకులు



2 లో

## ఈదురు గాలులతో కురిసిన భారి వర్షానికి కూలిన ఇండ్లు

**విరిగిన స్థంభాలు, చెట్లు, స్థంభించిన జనజీవనం**

2 లో



ప్రతాప్ సింగారంలో ఈదురు గాలులకు ఇండ్ల పైకప్పులు లేచిపోయిన దృశ్యం.

### తుర్కయంజాల్‌లో జోరుగా కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలు

## తూ.. తూ.. మంత్రంగా నోటీసులతో చేతులెత్తేస్తున్న అధికారులు

- తుర్కయంజాల్ మున్సిపాలిటీలో జోరుగా సాగుతున్న అక్రమ నిర్మాణాలు.
- మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలపై తూ.. తూ.. మంత్రంగా నోటీసులు జారీ చేస్తూ చేతులు ఎత్తేస్తున్న అధికారులు.
- అనుమతులు లేని నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న వైఖరిలో జాడలేని అధికారుల చర్యలు , మున్సిపల్ ఆదాయానికి భారీగా గండి.
- రాత్రికి రాత్రి నిర్మాణాల కొనసాగింపు, తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్న హెచ్ఎండిఏ, మున్సిపల్, అధికారులు.





తుర్కయంజాల్,మేజర్ న్యూస్: తుర్క యం జాల్ మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మా ణాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది. నిబంధనలకు విరుద్ధంగా, అనుమతులు లేకుండా ఎలాంటి నిర్మాణాలు చేపట్టిన, ప్రభుత్వ స్థలాలు, పార్కు స్థలాలు కబ్జా పెట్టిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, ప్రతి ఒక్కరు తప్పనిసరి నిర్మాణాలకు కావాల్సిన అనుమతులు పొందాలని తెలిపిన తుర్కయంజాలు మున్సిపల్ అధికారులు కేవలం పత్రిక ప్రకటనలకే వారి చర్యలు పరిమి తమ య్యాయని అధికారులపై విమర్శలు వెలు వెత్తు తున్నాయి. తుర్కయంజాల్ మున్సిపాలిటీ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న ట్టువంటి బ్రహ్మణపల్లి రోడ్డు లో గల డాల్ఫిన్ చాక్లేట్ కంపెనీ సమీపంలో ఎలాంటి అను మతులు లేకుండా భారీ స్థాయిలో

మిగతా 6లో

సూర్య
సోమవారం
27 మే 2024

# కన్హాశాంతి వనం ప్రపంచంలోనే అతిపెద్ద ధ్యానకేంద్రం

## – మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్‌యాదవ్



నందిగామ, మేజర్‌న్యూస్ (మే 26): శాంతియుత సమాజ నిర్మాణానికి ధ్యానం ఎంతగానో దోహదం చేస్తుందని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్‌యాదవ్ అన్నారు. ధ్యాన విలువలను ప్రపంచానికి చాటుతున్న దాజీ అభినంధణీయులని ఆయన కొనియాడారు. నందిగామ మండల పరిధిలోని కన్హాశాంతి వనం హార్ట్‌ఫుల్‌నెస్ ధ్యానకేంద్రాన్ని ఆదివారం మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్‌యాదవ్ సతీసమేతంగా సందర్శించారు. ఈ సందర్భంగా ధ్యానకేంద్రంలో దేశీయ వృక్ష జాతులను సంరక్షణకు చర్యలు, ధ్యాన విలువలను ప్రచారం చేస్తున్న ప్రపంచస్థాయి టిష్యూ కల్చర్ ల్యాబ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యప్రదేశ్ ప్రభుత్వం హార్ట్ ఫుల్‌నెస్‌తో కలిసి పనిచేయడం మొదటిసారి కాదని తమ ప్రభుత్వం వివిధ జిల్లాలు, పట్టణాలలో హరితహారం కార్యక్రమాలతో ముందుకుసాగుతున్నట్లు తెలిపారు. మధ్యప్రదేశ్‌లోని ప్రతి ఇంట్లో ధ్యాన అభ్యాసాన్ని బోధించడం, తద్వారా ప్రతి ఒక్కరూ తమలో సమతుల్యత కలిగిఉండేలా ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కన్హా శాంతి వనానికి రావడం ఇదే మొదటిసారని ఆయన పేర్కొన్నారు. కన్హాశాంతి వనం ప్రపంచంలోనే అతిపెద్ద ధ్యానకేంద్రమని, ఇక్కడ ధ్యానంతో పాటు అంతరించిపోతున్న జాతీయ వృక్షసంపదను కాపాడేందుకు చేపడుతున్న చర్యలు అభినంధణీయమని మోహన్‌యాదవ్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో కన్హాశాంతి వనం నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహారాష్ట్రలోని రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన శ్రీకర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన సబితా రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్ (మే 26): మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెల్లగూడ పరిధిలోని సీతా హోమ్స్ కు చెందిన శివరాజ్ మథుర్ కుమారుడు శ్రీకర్ మహారాష్ట్రలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకొని, వారినివాసానికి వెళ్లి ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి. ఆమె వెంబడి కార్పొరేషన్ బి ఆర్ఎస్ అధ్యక్షుడు ఆర్కల కామేష్ రెడ్డి,ఫ్లోర్ లీడర్ ఏ. భూపాల్ రెడ్డి,కార్పొరేటర్లు సిద్దాల లావణ్య బీరప్ప,బొక్క రాజేందర్ రెడ్డి, మేకల రవీందర్ రెడ్డి, ఖండాలు సుదర్శన్ రెడ్డి కాలనీవాసులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రికి బిజెపి నాయకుల సత్కారం



నందిగామ, మేజర్‌న్యూస్ (మే 26): నందిగామ మండల పరిధిలోని కన్హాశాంతి వనాన్ని ఆదివారం మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్‌యాదవ్ సతీసమేతంగా సందర్శించారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దేపల్లె అశోక్‌గౌడ్, నందిగామ మండల గిరిజమోర్చా అధ్యక్షులు హేమనీత్‌నాయక్‌లు స్థానిక బిజెపి నాయకులతో కలిసి మధ్యప్రదేశ్ సి.ఎం కు ఘనంగా స్వాగతం పలికి పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు చెన్నయ్య, కొత్తూరు మండలపార్టీ అధ్యక్షులు మంగలి రమేష్, నాయకులు ప్రశాంత్‌గౌడ్, బిజెవైఎం మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, బూత్ కమిటి అధ్యక్షులు నవీన్‌చారి పాల్గొన్నారు.

## చదువుతోపాటు ఆటపాటల్లో రాణించాలి



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (మే 26): యువత చదువుతోపాటు ఆటపాటల్లో రాణించాలని ఫిషర్‌మెన్ కమిటీ రాష్ట్ర నాయకులు బుడ్డా నర్సింహ అన్నారు. ఫరూఖ్‌నగర్ మండలంలోని ఎలికట్ట గ్రామంలో భగత్‌సింగ్ యూత్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు క్రికెట్ సామాగ్రితోపాటు టీషర్టులను అందజేశారు. ఈ సందర్భంగా బుడ్డా నర్సింహ మాట్లాడుతూ.. విద్యార్థులు, యువత చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే అంతర్జాతీయ ఖ్యాతి లభిస్తుందన్నారు. క్రీడాకారులు పట్టుదల, అంకితభావం స్నేహపూరిత వాతావరణంలో క్రీడల్లో రాణిస్తే విజయం ఖాయమన్నారు. గెలుపుకు పొంగిపోకుండా, ఓటమికి కుంగిపోకుండా కఠోర సాధన చేసి విజయంవైపు అడుగులు వేయాలన్నారు. మంచి క్రమశిక్షణతో క్రీడల్లో రాణించి రాష్ట్రం, దేశానికి ప్రాతినిథ్యం వహించాలని, మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. భగత్‌సింగ్ స్ఫూర్తితో యువతకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎండీ.యూసుఫ్, శ్యాంకుమార్, గడ్డమీది శ్రీను, బుడ్డొళ్ల సురేష్, కావలి నరేష్, కిరణ్, రాజేష్, రాము, ఢిల్లీ శివ, శ్రీకాంత్, పిట్టల జంగయ్య, వెంకటేష్, అంజి, ప్రసాద్, నరేష్, మణికంఠ, గిరి, రాజేష్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## బోయపల్లి రాఘవేందర్ రెడ్డి చాటుకున్న దాతృత్వం



బాలాపూర్ మేజర్ న్యూస్(మే 26): కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 26వ డివిజన్ లో అనారోగ్యంతో బాధపడుతున్న మనోహర్ కుటుంబానికి నేను అండగా ఉంటాను, అంటూ వైద్యానికి కావలసిన ఆర్థిక సహాయం అందిస్తానని భరోసా ఇచ్చారు. అనంతరం పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరి రాకేష్, వినోద్ నాయక్ ,మధు, తదితరులు పాల్గొన్నారు.

## ఈదురు గాలులతో కురిసిన భారి వర్షానికి కూలిన ఇండ్లు



ఘట్‌కేసర్ రూరల్ / ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(మే 26) : ఘట్‌కేసర్ ఉమ్మడి మండలంలో మెరుపులు ఈదురు గాలులతో కూడిన భారి వర్షానికి పలు గ్రామాలలో ఇండ్ల పైకప్పులు విరిగి పడడం, చెట్లు కూలడం, కొమ్మలు విరుగడం విద్యుత్ స్థంబాలు కూలడంతో దాదాపు గంటల తరబడి విద్యుత్ అంతరాయం ఏర్పడడంతో ప్రజలు, వాహణ దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవండతో పాటు, ప్రజలు ఎక్కడికక్కడ స్థంభించిపోయారు. ఘట్‌కేసర్ మండలం ప్రతాప్ సింగారం గ్రామంలో బి.వోద్, ఎన్.కుమార్, జోగు బిక్షపతి, ఎం.శ్రీలత, జే.రాజుల ఇండ్ల పైకప్పులు ఈదురు గాలులకు లేచిపోయాయి. పోచారం మున్సిపాలిటీ సంస్కృతి టౌన్‌షిప్‌లో రోడ్లపై చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి, అనంతరం స్థానిక కౌన్సిలర్ బెజ్జంకి హరిప్రసాద్ రావు సిబ్బందితో రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలిగించారు. అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప కాలనీలో విద్యుత్ ట్రాన్స్‌ఫారం ఈదురు గాలులతో విరిగి నేలపై పడింది. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని జాతీయ రహదారి మాధవ రెడ్డి బ్రిడ్జి సమీపంలో రోడ్డుకు అడ్డంగా విరిగి పడిన చెట్టును కౌన్సిలర్ చందుపట్ల వెంకట్‌రెడ్డి మున్సిపాలిటీ సిబ్బంది, జేసీబీ సహాయంతో సహాయక చర్యలు చేపట్టారు. బొక్కోనిగూడ బస్సు స్టాప్ సమీపంలో చెట్టు విరిగి పడడంతో స్థానిక కౌన్సిలర్ బొక్క సంగీత ప్రభాకర్ రెడ్డి మున్సిపాలిటీ సిబ్బందితో కలసి సహాయక చర్యలు చేపట్టారు. ఘట్‌కేసర్ అండర్ పాస్ వద్ద హోర్డింగ్ విరిగి పడింది. ఇసిఐఎల్ రోడ్డులో ఇలా పెద్ద ఎత్తున ఈదురు గాలులతో చెట్లు విరిగి పడడంతో ఇండ్ల పై కప్పులు ఎగిరి పోవడంతో ప్రజలు ప్రయానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

## మృతుడి కుటుంబానికి బిజెపి మండలాధ్యక్షుడి చేయూత



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 26): మాడ్గుల మండలం నర్సంపల్లి గ్రామానికి చెందిన ఎట్టె జంగయ్య అనారోగ్యంతో బాదపడుతూ ఇటీవలే మృతిచెందాడు. ఈ మేరకు విషయం తెలుసుకున్న బిజెపి మండల అధ్యక్షులు నల్లగాసుల పెద్దయ్యయాదవ్ ఆదివారం స్థానికులతో కలిసి మృతుడి కుటుంబీకులను పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు. మృతుడి కుటుంబీకులను పరామర్శించినవారిలో స్థానికులు పోలె వెంకటయ్య, కడారి వెంకటయ్య, పోలె మహేందర్, పోలె శివకుమార్, కూన ఆంజనేయులు, పోలె సాలయ్య తదితరులున్నారు.

## లెనిన్ నగర్ లో శ్రీ అభయాంజనేయ స్వామి సప్తమ వార్షికోత్సవాలు



బాలాపూర్ మేజర్ న్యూస్ (మే 26): మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని లెనిన్ నగర్ రైతు బజార్ సమీపంలో ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి సప్తమ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.... ప్రతి ఏటా వార్షికోత్సవ తో పాటు బ్రహ్మోత్సవాలు కూడా జరుపుకుందామని కాలనీవాసులతో పలువురు నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు దిండు రాజ్ గౌడ్, కార్పొరేషన్ కార్పొరేటర్ వేముల నరసింహ, కో ఆప్షన్ సభ్యులు జటావత్ రవి నాయక్, జటావత్ శీను నాయక్,భూపేష్ గౌడ్,అవినాష్,లక్ష్మణ్ ముత్రాజ్, శ్రీనివాసులు,కాలనీవాసులు, ఆలయ కమిటీ సభ్యులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## గువ్వల మైసమ్మకు మొక్కులు తీర్చుకున్న కాంగ్రెస్ నాయకులు

వికారాబాద్, మేజర్‌న్యూస్ (మే 26)ః గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ గెలవాలని గువ్వల మైసమ్మకు మొక్కు కున్న చిట్టంపల్లి తాండ వాసుల కోరిక నెరవేరడంతో గ్రామంలోని గువ్వల మైసమ్మ తల్లికి ఆదివారం మొక్కు తీర్చుకున్నారు. ఈ వేడుకకు తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ నియోజక వర్గశాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్, వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యం సేట్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ కిషన్ నాయక్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రమేష్, మాజీ జెడ్పిటిసి ముక్తార్ షరీఫ్, నాయకులువెంకట్ రెడ్డి, వెంకటయ్య గౌడ్, తాంద్ర రమేష్, మల్లయ్య, నర్సింలు, లాలు, ఈశ్వర్, బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



కందుకూరు, మేజర్ న్యూస్ ( మే 26): అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందిన అల్లం వీరేశం కు ఆర్థిక సహాయం అందించారు. కందుకూరు మండలం ఆకులమైలారం గ్రామానికి చెందిన వీరేశం గతకొన్ని రోజులూ అనారోగ్యంతో నగరంలో చికిత్స పొందాడు. గ్రామానికి చెందిన మున్నూరుకాపు సంఘము ఆధ్వర్యంలో కందుకూరు మండల సహకార సంఘం చైర్మన్ దేవర శెట్టి చంద్రశేఖర్,30 మంది సభ్యులు కలిసి ఆదివారం రూ.1 లక్ష 65 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి తోడ్పాటును అందించారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మే 26) : చిన్ననాటి జ్ఞాపకాలు కాలను నెమరు వేసుకుంటూ ఆనందంగా సరదాగా పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ఆదివారం శామీర్‌పేట జెడ్పి హైస్కూల్ 2004 – 2005 సంవత్సరం నాటి పూర్వపు విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. సుమారు 55 మంది ఈ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా తూముకుంట పరిధిలోని సమ్మర్ గ్రీన్ రిసార్ట్ లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పూర్వపు విద్యార్థులు ఆటపాటలతో సందడిగా గడిపారు. తమ చిన్ననాటి స్నేహితులు చాలా సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో పాటు స్కూల్ సమయాల్లో చేసిన అల్లరి చేష్టలను గుర్తుకు చేసుకున్నారు. ఇన్ని సంవత్సరాల తర్వాత కలుసుకున్న పూర్వపు విద్యార్థులు పలు ఆట పాటలతో ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా పలువురు పూర్వపు విద్యార్థులు



మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాల తర్వాత తమతో చదువుకున్న చిన్ననాటి స్నేహితులు కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఒకరికొకరు అలింగనం చేసుకుంటూ వారి వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు.

# పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్‌లో సమ్మర్ క్యాంప్ షోకేస్



విద్యార్థులకు సర్టిఫికెట్‌లు అంద జేస్తున్న ప్రిన్సిపాల్ శ్రీలత

కీసర,మేజర్ న్యూస్ (మే,26):విద్యార్థులు సమ్మర్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీలత చన్నా ప్రగఢ పేర్కొన్నారు. పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ తన సమ్మర్ క్యాంప్ షోకేస్‌ను సగర్వంగా ప్రదర్శించింది. ఇందులో పాల్గొనేవారు వివిధ రకాల కార్యకలాపాలలో తమ అభ్యాసాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమం జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంతో ప్రారంభమైంది అనంతరం ప్రిన్సిపాల్ శ్రీలత చన్నాప్రగడ స్ఫూర్తిదాయకమైన ప్రసంగంలో సంపూర్ణ విద్య యొక్క ప్రాముఖ్యతను మరియు విద్యార్థుల సమగ్ర అభివృద్ధిని పెంపొందించడంలో పాఠ్యేతర కార్యకలాపాల పాత్రను ప్రధానంగా వివరించారు. శిబిరం అంతటా విద్యార్థుల ఉత్సాహంతో అంకితభావాన్ని ప్రదర్శించడం పై సంతోషంతో ఆమె అభినందించారు.విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లల ఎదుగుదలకు ఇచ్చే ప్రోత్సహం ఇలాగే కొనసాగాలని కోరుతూ..విద్యార్థుల తల్లితండ్రులకు







ధన్యవాదాలు తెలిపారు. సాంస్కృతిక సెగ్మెంట్ విఘ్నేశ్వరుని వందనతో ప్రారంభమైంది, తర్వాత సంగీత మెడ్లీ మరియు డ్యాన్స్ మెడ్లీతో సహా ఘనమైన ప్రదర్శనలు జరిగాయి.

అదనంగా, గ్యాలరీ వాక్ విద్యార్థుల పని యొక్క ఆకట్టుకునే చేతివ్రాత ప్రదర్శనలను కలిగి ఉంది. ప్రదర్శన అద్భుతమైన బాస్కెట్‌బాల్ ప్రదర్శన, ఆకర్షణీయమైన స్కేటింగ్ ప్రదర్శన, స్నేహపూర్వక ఫుట్‌బాల్ మ్యాచ్, స్విమ్మింగ్ ఎగ్జిబిషన్ మరియు అవుట్‌డోర్ ఆడిటోరియంలో పుస్తక పఠన సెషన్‌తో కొనసాగింది. పాల్గొన్న వారందరికీ సర్టిఫికెట్లు అందించబడ్డాయి మరియు జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగిసింది. తమ పిల్లల విజయాలను చూసిన తల్లిదండ్రులు ఎంతో సంతృప్తిని, సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# ఉద్యోగుల ఇళ్ల స్థలాల పంపిణీకి సహకారం అందించి న్యాయం చేయాలి

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం గోపన్ పల్లిలో ఉద్యోగులకు కేటాయించిన ఇళ్ల స్థలాల పంపిణీకి సహకారం అందించి న్యాయం చేయాలని తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్ల సంఘం విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కనకం కొమరెల్లి, కార్యనిర్వాహక కార్యదర్శి జి. సూర్యకళ తదితరుల నేతృత్వంలోని ప్రతినిధి బృందం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక, అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డిలను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఇటీవల రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి ఇళ్ల స్థలాల కేటాయింపు విషయమై విన్నవించగా సమగ్ర వివరాల కోసం రంగారెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారని గుర్తు చేశారు. దీని దృష్ట్యా జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లను కలిసి నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి త్వరితగతిన అందించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఇళ్ల స్థలాల విషయంలో తమకు జరిగిన అన్యాయాన్ని వివరించినట్లు చెప్పారు. వారు సానుకూలంగా స్పందించారని వివరించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులు, పెన్షనర్లకు ఇళ్ల స్థలాలు ఇవ్వగా... ఇళ్లను నిర్మించుకోలేదనే నెపంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు లాక్కుని తీవ్ర ద్రోహానికి పాల్పడిందని దుయ్యబట్టారు. రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం మానవతా దృక్పథంతో వ్యవహరించి తమకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా అధికారులు నివేదిక సమర్పించిన తర్వాత మరోసారి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారిని కలుస్తామని, మంత్రి గారి సహకారంతో .ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారిని కలిసి న్యాయం చేయాలని కోరతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు రామనాథం చెట్టి, అబ్దుల్ సాదిక్ , కమలాకర్ రావు, , ఎం. స్వర్ణకుమారి, రాజేశ్వరి, జయంత్ ప్రకాశ్ , జి.యాదగిరి, %%. రాంచందర్, పి. రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కుల్కచర్లలో భారీ వర్షం



ముజహీద్ పూర్‌లో విరిగిన చెట్టు



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మే 26): ఉమ్మడి కల్కచర్ల మండల వ్యాప్తంగా ఆయా గ్రామాలలో భారీ వర్షాలు పడ్డాయి. భారీ వర్షంతో ముజాహిద్ పూర్ గ్రామంలో చెట్టు విరిగి రోడ్డుపై పడింది. అదేవిధంగా చౌడపూర్ గ్రామంలో విద్యుత్ స్తంభం విరిగింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురైయ్యారు. సంబంధిత అధికారులు సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టారు.

చౌడాపూర్‌లో విరిగిన విద్యుత్ స్తంభం

# నేడు కరెంట్ ఉండని ప్రాంతాలు

మేడిపల్లి మేజర్ న్యూస్ (మే 26): 11కేవి మేడిపల్లి పీఅండ్ ఫీడర్ 33/11కేవి మేడిపల్లి ఫీడర్ పరిధిలో చెట్ల కొమ్మల కటింగ్, మరమత్తుల కారణంగా 11కేవి మేడిపల్లి ఫీవర్ పరిధిలో సోమవారం ఉదయం 11గంటల నుంచి మధ్నాహ్నం 12.30 గంటలవరకు వెస్ట్ కమలానగర్, భరత్పురి కాలనీ, వినాయక నగర్, శ్రీనివాస నగర్ కాలనీ,ఓంవిహార్ కాలనీ,మారుతీ నగర్, ప్రశాంతానగర్, శ్రీసాయి నగర్,క్రాంతికాలనీ, వీజీకాలనీ, వివేకనంద కాలనీ, ఏరియాలో విధ్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు విద్యుత్ అధికారులు తెలిపారు. 33/11కేవి ధరనీ కాలనీ ఫీడర్ పరిధిలో చెట్ల కొమ్మల కటింగ్ కారణంగా 11కేవి ధరనీ కాలనీ ఫీడర్ పరిధిలో సోమవారం మధ్నాహ్నం 3గంటలనుంచి సాయంత్రం 4.30గంటలవరకు సాయిహిల్స్, పీఆండ్ కాలనీ, శ్రీనివాస నగర్, వినాయక నగర్.సంపూర్ణ కాలనీ మేన్ రోడ్డు,సాయిరాం నగర్ కాలనీ, క్రాంతి కాలనీ, గ్రీన్లాండ్స్ కాలనీ,పంచవటి కాలనీ రోడ్డు నెంబర్ 1.2.3. విహారికా కాలనీ రోడ్డు నెంబర్1,2,3,4,5, కాకతీయనగర్ కాలనీ, ధరణి కాలనీ ఏరియాల్లో విధ్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు విధ్యుత్ ఏఈ వి.ప్రదీప్ కుమార్ తెలిపారు.

**LOST OF DOCUMENT**

M. ASHOK S/O M.LAKSHMA REDDY have Lost Original Sale Deed Document while shifting house. The document No.7014/2016, Registered at S.R.O Hayathnagar and plot No.316 North part in Sy.No. 84 & 85 admeasuring area 150Sq. Yards situated at Kuntloor(V), Hayathnagar(M), Ranga Reddy District. If found please call MALLIKA 8374953078.

**WANTED**

Experience, Pre-Primary, Primary and Higher Classes English, Maths, Science, Social & PET Teachers for

Anjani School, Narapally

9347521899
8019601899

సూర్య

సోమవారం
27 మే 2024

# ఆటా – 2024 వేడుకలకు ఆహ్వానం అందడం సంతోషకరం

- అమెరికాలోని ప్రవాస భారతీయులు మూడున్నర దశాబ్దాలుగా వివిధ సేవా కార్యక్రమాలు
- గత మూడేండ్లుగా అమెరికా తెలుగుసంఘం సహకారంతో కడ్తాల్‌లో వివిధ అభివృద్ధి పనులు
- వివరాలు వెల్లడించిన సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి




కడ్తాల్, మేజర్‌న్యూస్ (మే 26): అమెరికాలోని తెలుగు రాష్ట్రాల ప్రవాస భారతీయులు 35 సంవత్సరాలుగా తెలుగు రాష్ట్రాలలో అనేక సామాజిక కార్యక్రమాలు చేపడుతూ సొంత గడ్డపై వారికున్న మమకారాన్ని చాటుతున్నారని సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు , కడ్తాల్ తాజా మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి అన్నారు. ఆటా నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భాగంగా 2019 సంవత్సరంలో ఆటా – 2020 వేడుకలకు ప్రీమియర్ స్పాన్సర్‌గా తాను వ్యవహరించి ప్రవాస భారతీయుడు, అమెరికా తెలుగు సంఘం ప్రతినిధి గూడూరు కిషోర్ ద్వారా కడ్తాల్ మండల కేంద్రంలో అనేక సేవా కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని ఆయన వివరించారు. ఈ మేరకు 2024 ఆటా వేడుకలకు తనకు ఆహ్వానం అందినట్లు ఆదివారం లక్ష్మినర్సింహ్మారెడ్డి వెల్లడిస్తూ 2019, 2021, 2023 సంవత్సరాలలో కడ్తాల్ మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ తరగతులు, మంచినీటి సౌకర్యాలు, విద్యార్థిని, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, స్కూలు బ్యాగులు, కరోనా సమయంలో కరోనా కిట్లు, నిరుపేదలకు వృత్తిపరమైన పనిముట్లతో పాటు ప్రమాదాల నివారణలో పోలీసు వారు వినియోగించే వేగ నియంత్రికలు అందజేసి ఆటా సేవా దృక్పథాన్ని చాటినట్లు తెలిపారు. అంతేగాకుండ నవత, యువత, భవిత అనే నినాదంతో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందని, ప్రతి రెండేళ్ళకోమారు తెలుగు రాష్ట్రాలలో జరిగే ఆటా వేడుకలలో చురుకైన పాత్ర పోషించిన తనకు అమెరికా తెలుగు సంఘం నుండి ఈ యేడాది జూన్ 7 –9 తేదిలలో అమెరికా (అట్లాంటా రాష్ట్రం), జార్జియా నగరంలో జరిగే 18వ అమెరికా తెలుగు యూత్ కన్వెన్షన్‌కు రావాలని ఆహ్వానం అందినట్లు తెలిపారు. తనకు అమెరికాలో జరిగే ఆటా – 2024 వేడుకలకు ఆహ్వానం అందడం సంతోషంగా ఉంద, మున్ముందు కూడ ఆటా సేవా కార్యక్రమాల్లో భాగస్థుడిని కావడానికి ఈ వేడుకలకు వెళ్ళనున్నట్లు లక్ష్మినర్సింహ్మారెడ్డి వివరించారు.

# క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసానికి దోహదం

కందుకూరు, మేజర్ న్యూస్( మే 26): క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసానికి దోహదడతాయని, క్రీడా స్ఫూర్తితో పోటీల్లో క్రీడాకారులు పాల్గొనాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగుల ప్రభాకర్ రెడ్డి అన్నారు.కందుకూరు మండలం నేదునూరు గ్రామంలో నేదునూరు క్రికెట్ లీగ్ (ఎన్ సీఎల్)7వ సీజన్ ముగింపు కార్యక్రమంలో భాగంగా విజేతలకు తాజా మాజీ సర్పంచ్ కాసుల రామకృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఎండి అఫ్జల్ బేగ్ లు కలిసి బహుమతులు అందజేశారు. ఇందులో 10 జట్లు పాల్గొనగా ఈ సీజన్ విజేతగా సన్రైసర్స్ (ఎస్ ఆర్ హెచ్)రన్నర్ బుల్స్ జట్లు నిలిచాయి. కందుకూరు మండలం వైస్ ఎంపీపీ గంగుల శమంతా ప్రభాకర్ రెడ్డి టీం సభ్యులకు టీషర్ట్ లు విజేతగా నిలిచిన జట్టుకు ఫస్ట్ ప్రైజ్ మనీ 20 వేలు నగదు బహుమతి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నేటితరం విద్యార్థులు, యువతరం టెక్నాలజీ వైపు దూసుకెళ్తున్న ఈ తరుణంలో క్రీడలపై ఆసక్తిని పెంపొందించేలా క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడలతో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం పెంపొందడంతోపాటు ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడుతాయన్నారు. ప్రపంచంతో పోటీ పడుతూనే ఆరోగ్యాన్ని



కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. శరీరానికి సరైన వ్యాయామం లేకపోతే రోగాల బారినపడే అవకాశం ఉంటుందన్నారు. ఒకే చోట కూర్చొని కంప్యూటర్ ఉద్యోగం చేసే వారు తప్పనిసరిగా ప్రతిరోజూ కొంత సమయాన్ని వ్యాయామం లేదా క్రీడలకు కేటాయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సోమరాజు, వెంకటేష్, ఇంద్రకంటి రాకేష్ గౌడ్, గడిగే రాములు గౌడ్, నిజమోద్దీన్, సద్దాం, సల్మాన్, అవైస్, రాజవర్ధన్ రెడ్డి, నాగరాజ్, ప్రశాంత్, రాజేష్, శివ, చంటి, కెప్టెన్స్, ఆర్గనైజర్లు,సభ్యులు, గ్రామ యువత పాల్గొన్నారు.

# గ్రామ దేవతల పండుగలను ప్రజల ఆనందంగా జరుపకోవాలి



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మే 26) : వర్షాకాలం ఆరంభం వేళలో గ్రామాలలో తమ ఆరాధ్య దైవులైన గ్రామ దేవతల బోనాల పండుగలను ప్రజలు ఆనందం

### తలకొండపల్లి మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్‌యాదవ్

జరుపుకోవాలని తలకొండపల్లి మాజీ ఎంపిపి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం యాదవులు తమ ఆరాధ్య దైవాలైన గొర్ల పోచమ్మ సౌడమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. బోనాల ఉత్సవాలకు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. బోనాల పండుగకు హాజరైన శ్రీనివాస్ యాదవ్‌ను యాదవ సంఘం నాయకులు శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కృష్ణయ్య యాదవ్, శేఖర్ యాదవ్, మల్లేష్ యాదవ్, పాండు యాదవ్, మధు యాదవ్, రాజు యాదవ్, లింగం యాదవ్, రవీందర్ యాదవ్, శ్రీకాంత్ యాదవ్, శేఖర్ యాదవ్, నూకం శేఖర్, యాదవ సంఘం నాయకులు, యువకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం

కడ్తాల్, మేజర్‌న్యూస్ (మే 26): కడ్తాల్ మండలం సాలార్‌పూర్ గ్రామానికి చెందిన నేనావత్ జేమ్లా గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ ఆదివారం మృతిచెందారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న కడ్తాల్ జడ్‌పిటిసి, రంగారెడ్డి జిల్లాపరిషత్ గ్రామీణాభివృద్ధిశాఖ స్టాండింగ్ కమిటి సభ్యులు జర్పుల దశరథ్‌నాయక్ స్థానిక నాయకులతో కలిసి సాలార్‌పూర్ గ్రామానికి చేరుకొని జేమ్లా పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబీకులను పరామర్శించి తన కుమారుడి పేరిట నెలకొల్పిన జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి అండగా తామున్నామని భరోసానిచ్చారు. అదేవిధంగా సాలార్‌పూర్ ఎంపిటిసి ప్రియా రమేష్ మృతుడి కుటుంబీకులకు 3వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఆర్థిక సహాయం అందజేత సమయంలో జడ్‌పిటిసి వెంట మాజీ ఎంపిపి సువాలి పంతునాయక్, మాజీ సర్పంచ్, నాయకులు విజయలక్ష్మి శంకర్ జగన్, తావు, శ్రీను, శంకర్, పూల రవి తదితరులున్నారు.



# బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సబితారెడ్డి



కందుకూరు, మేజర్ న్యూస్ (మే 26): ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మృతిచెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త కూతురు మృతి చెందింది. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదివారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కందుకూరు మండలం సార్లరావులపల్లి గ్రామానికి చెందిన ముడావత్ బుజ్జి వైఫ్ ఆఫ్ సేవియా కూతురు అంజలి గత 26 తారీకున రాచులూరు పెద్దమ్మ దగ్గర ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. 25 రోజులు నగరంలో హాస్పిటల్లో చికిత్స పొందుతూ ఈనెల 23వ తేదీన మృతి చెందింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... అంజలి కుటుంబానికి అండగా బీఆర్ఎస్ పార్టీ అండగా నిలబడుతుందని ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మన్నే జయేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ సురసాని సురేందర్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ చంద్రశేఖర్, పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ నాయక్, మాజీ సర్పంచ్ గోవర్ధన్ నాయక్, పార్టీ అధ్యక్షులు గ్రామ శాఖ శ్రీరామ్, శ్రీను నాయక్, గోవర్ధన్, మండల నాయకులు పాల్గొన్నారు.

# చల్లని మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ



మణికొండ, మేజర్ న్యూస్ (మే 26): మణికొండ మున్సిపల్‌లోని ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని వీఆర్4 గ్రూప్ మణికొండ స్వర్ణ దేవాలయం సమీపంలో చల్లని మజ్జిగ ప్యాకెట్లను ఉంచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసిడెంట్ బి బాపూజీ, సెక్రటరీ శ్రీ డిఎస్ఆర్ దాస్ మాట్లాడుతూ ఎండాకాలంలో దాహర్తిని తీర్చడంలో ఎంతో సంతోషం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు బి.ప్రదీప్‌రావు, సాంబశివరావు, ఎస్. రామసుబ్బయ్య, ఎస్ నాగేంద్రరావు, రంగాచారి, నాగభూషణం, కన్నయ్య, ప్రభావతి, మంజూ అగర్వాల్ మరియు ఆమె భర్త అల్కాపూర్ నుండి లక్షణ్, కాంతారావు, నాయుడు, ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ విద్యాసంస్థలు నాణ్యమైన విద్యను అందించాలి

### కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 26) : ప్రైవేట్ విద్యాసంస్థలు ఫీజులపైన దృష్టి సారించడమే కాకుండా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు చొరవ చూపాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ అన్నారు. ఆదివారం కార్పోరేషన్ పరిధిలోని ఏడవ డివిజన్ పద్మశ్రీ హిల్స్‌లో సెయింట్ అన్నీ నూతన స్కూల్ ప్రారంభోత్సవానికి కార్పొరేటర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. కార్పొరేటర్‌గా తన వంతు సహాయ సహాకారాలు పాఠశాలకు ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

సూర్య



# నేటి యువతకు స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

● బహుజనుల రాజ్యాధికారమే లక్ష్యంగా నేటి యువత కృషి చేయాలి ● అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,నత్తి మైసయ్య




చిత్రపటానికి నివాళ్లు అర్పిస్తున్న దృశ్యం.

మేడిపల్లి మేజర్ న్యూస్ (మే 26)ః
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి జ్ఞానమాల కార్యక్రమం 275 ఆదివారాలుగా విజయవంతంగా కొనసాగుతుంది.

ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇచ్చిన స్ఫూర్తితో నేడు ఎంతోమంది యువతి యువకులు నేడు అన్ని రంగాలలో విజయం సాధిస్తున్నారని నేటి యువత ఉన్నత విద్యను అభ్యసించినప్పుడే ఉన్నత లక్ష్యాలను సాధిస్తారని అందుకు స్ఫూర్తిగా భువనగిరి వాస్తవ్యుడు బుగ్గ సురేష్ ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్తుండడంతో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం తరఫున ఘనంగా సన్మానించి నత్తి మైసయ్య అభినందించారు. అదేవిధంగా అంబేద్కర్ కలలగన్న దళిత బహుజనుల రాజ్యాధికారం సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు బుగ్గ మైసయ్య,, అంజయ్య,నత్తి విజయకుమార్, రాపోలు శ్రీరాములు జి యాకయ్య బుగ్గ సురేష్. ఏ రాజేష్ సవరపుబయన్న, హరి,జై భీమ్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ వానాకాలం యాక్షన్ ప్లాన్

● మేడ్చల్ జిల్లాలో **28,115** వేల ఎకరాల్లో పంటల సాగు అంచన ● ఇందులో **18,900** ఎకరాల్లో వరి
● అందుబాటులో విత్తనాలు, ఎరువులు
● మేరీ రేఖ... జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని వెల్లడి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 26)ః మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ఈ వర్షాకాలంలో (ఖరీఫ్) మొత్తం 28,115 ఎకరాల్లో పంటల సాగు జరిగే అవకాశం ఉంది. ఇందుకు సంభందించి మేడ్చల్ జిల్లా వ్యవసాయ శాఖ అంచనాలను రూపొందించింది. అందుకు అనుగుణంగా, రైతులకు అవసరమైన ధాన్యం, విత్తనాలు, రసాయన ఎరువులు అందుబాటులో ఉంచే విధంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించింది. ఆ మేరకు ప్రభుత్వానికి నివేదికను సిద్ధం చేసి నివేదించింది. కాగా, మేడ్చల్ జిల్లాలో సాధారణ సాగు విస్తీర్ణం 28, 585 ఎకరాలు కాగా, గత సంవత్సరం జిల్లాలో 2023 -24 వానాకాలంలో 26,908 ఎకరాల్లో రైతులు పంటలు సాగు చేశారు. దీనితో, ఈ వానాకాలంలో దాదాపుగా 28,115 ఎకరాల్లో సాగు జరిగే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ భావిస్తోంది. జిల్లాలో ఈ సంవత్సరం ఏయే పంటలు, ఎన్ని ఎకరాల్లో సాగు జరిగే అవకాశం ఉందో వాటికి సంభందించిన అంచనా వివరాలు ఇలా ఉన్నాయి.

**వరి సాగు 18,900 ఎకరాలు:**

మేడ్చల్ జిల్లాలో ఈ వానా కాలంలో 18,900 ఎకరాలలో వరి సాగు జరిగే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. కాగా గత ఏడాది జిల్లాలో 17,880 వరి సాగు చేశారు. ఈ సారి అదనంగా మరో వెయ్యి ఎకరాలలో వరి సాగు జరుదుతుందని అంచనా వేస్తున్నారు. దీనికి అనుగుణంగా విత్తనాలను అందుబాటులో ఉంచారు. ఈ సారి వర్షాలు సమృద్ధిగానే కురుస్తాయి అన్న వార్తలు వస్తున్నందున వ్యవసాయ శాఖ అంచనా మేరకు వరి సాగు జరిగే అవకాశమే ఎక్కువగాకనపడుతోంది.

**5,990 ఎకరాల్లో ఉద్యాన పంట:**

అలాగే, ఈ సంవత్సరం జిల్లాలో మొత్తం 5,990 ఎకరాల్లో ఉద్యాన పంటలు కూరగాయలు, ఆకు కూరలు, పూలు, పండ్ల తోటల సాగు జరిగే అవకాశం ఉంది. ఇందులో, 4,170 ఎకరాల్లో పండ్ల తోటలు, 1,820 ఎకరాల్లో కూరగాయలు సాగు జరుగనుందనీ అంచనాలను రూపొందించారు. అలాగే, గడ్డి రకాలు 2,250లు, ఇతర పంటలు 520 ఎకరాల్లో మొత్తం కలిపి 2,770 ఎకరాల్లో సాగు జరగవచ్చునని వ్యవసాయ శాఖ అధికారులు భావిస్తున్నారు. జిల్లాలో ఈ ఉద్యాన పంటలు సాధారణ సాగు విస్తీర్ణం 6,914 ఎకరాలుండగా, గత ఏడాది మాత్రం 5,900 ఎకరాల్లో మాత్రమే సాగు చేశారు. దీనితో, ఈ వానాకాలంలో ఈ పంటల సాగు మరింత పెరుగుతుందనుకుంటున్నారు. ఇవి మాత్రమే కాకుండా జిల్లాలో కంది 50 ఎకరాలూ, అలాగే పత్తి 130 ఎకరాల్లో, మక్క జొన్న 250 ఎకరాల్లో, పచ్చ జొన్న 25 ఎకరాల్లో సాగు జరగవచ్చని అంచనా వేస్తున్నారు.

**సరిపడా విత్తనాల స్టాక్ అందుబాటులో:**

జిల్లాలో పంటల సాగు విస్తీర్ణం అనుసరించి, అవసరమైన విత్తనాలు అందుబాటులోనే ఉన్నట్టు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మేరీ రేఖ వెల్లడించారు. ఇందులో ముఖ్యంగా వడ్లు 4,725 క్వింటాళ్ళు, మక్క జొన్న 20 క్వింటాళ్ళు. జవార్ 11.25 క్వింటాళ్ళు, పత్తి గింజలు, కండి, పప్పు ధాన్యాలు కలిపి 11.2 క్వింటాల్ల స్టాక్ అందుబాటులో మేరీ రేఖ వెల్లడించారు.

**ఎరువులు కూడా:**

అదేవిధంగా, జిల్లాలో వానాకాలంలో పంటల సాగుకు సరిపడా ఎరువులు కూడా డీలర్స్ వద్ద అందుబాటులో ఉన్నట్టు వ్యవసాయ శాఖ అధికారిని మేరీ రేఖ వెల్లడించారు. ఇందులో ముఖ్యంగా, యూరియా 2194 మెట్రిక్ టన్నులు, డి.ఏ.పీ 2350 మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 29,327 మెట్రిక్ టన్నులు, ఎం.వో.పి 827 మెట్రిక్ టన్నులు, ఎస్.ఎస్.పి 165 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నట్టు ఆమె తెలిపారు. ఇవి కాకుండా జిల్లా అవసరాలను బట్టి స్టాక్ ను తప్పించుకునేందుకు చర్యలుతీసుకుంటామని కూడా మేరీ రేఖ వివరించారు.

# వెంటనే కొత్త కల్వర్టులను నిర్మించాలి

మండల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు హెచ్ సత్యయ్య కార్యదర్శి పి రఘురాం



దోమ, మేజర్‌న్యూస్ (మే 26)ః దోమ మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి, గంజిపల్లి రహదారి మధ్యలో ఉన్న పెద్ద వాగు కల్వర్టు చాలా రోజులుగా గుంతలు పడి కంకర తేలిందని మండల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు హెచ్ సత్యయ్య కార్యదర్శి పి రఘురాం అన్నారు. ఇక్కడ ఎన్నోసార్లు వాహనదారులు కింద పడటం జరిగిందన్నారు. మళ్లీ ఇప్పుడు ఈ ఏడాది వర్షాకాలం ప్రారంభమైందని ఈ రోడ్డు గుండా వెళ్లే ప్రయాణికులు ఆ చుట్టుపక్కల గ్రామస్తులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదేవిధంగా బ్రాహ్మణపల్లి బుద్లాపూర్ వెళ్లే దారిలో గ్రామానికి సమీపంలో ఉన్న వాగు కూడా చాలా గుంతలు పడి కంకర తేలియున్నదన్నారు. దీనితో ప్రయాణికులు చుట్టుపక్కల గ్రామస్తులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. కావున ప్రజా ప్రతినిధులు, అధికారులు వెంటనే ఈ వాగులకు కొత్త కల్వర్టులను నిర్మించి ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని మండల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు హెచ్ సత్తయ్య, కార్యదర్శి పి రఘురాం కోరడం జరిగింది. లేకపోతే ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఆందోళన చేపడుతామని డిమాండ్ చేశారు.



# రమేష్ కుమార్‌ను ఘనంగా సన్మానించిన పినపాక అసెంబ్లీ నాయకులు



రమేష్‌ను సన్మనిస్తున్న దృశ్యం

తాండూరు, మేజర్‌న్యూస్ (మే 26)ః వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జిగా రమేష్ కుమార్‌కు బాధ్యతలు అప్పగించడంతో గత పదిరోజుల నుండి పినపాక నియోజకవర్గంలో అక్కడి జిల్లా,రాష్ట్ర మరియు నియోజకవర్గ నాయకులను కో ఆర్డినేట్ చేస్తు సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ నియోజకవర్గ నాయకులు రమేశ్ కుమార్‌తో కలిసి పనిచేసిన తీరు పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ వారిని ఘనంగా సన్మానించారు. పార్లమెంట్ కన్వీనర్ ముసుకు శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గసభ్యులు సీతారామరాజు ,అసెంబ్లీ కన్వీనర్ భిక్షపతిలు మాట్లాడుతూ ఇంత తక్కువ సమయంలో మా నియోజకవర్గం లోని ప్రతి ఓటరును కలిసి బీజేపీ అభ్యర్థి గెలుపు కోసం మంచి ప్రణాలికతో సమిష్టిగా పనిచేసే విదంగా తాను వ్యవహరించిన తీరును ప్రశంసించారు. రాబోయే ఎన్నికల్లో రమేశ్ కుమార్ ఎమ్మెల్యేగా గెలవాలని అందుకు ఆ భద్రాచల రాముడి ఆశీస్సులు నిండుగా ఉంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం రమేశ్ కుమార్ మాట్లాడుతూ తనపై చూపించిన ఆత్మీయత పట్ల ధన్యవాదాలు తెలిపారు. పార్టీ ఆదేశించిన ప్రతి పనీ మనమంతా చిత్తశుద్ధితో చేద్దామంటూ కమలవికాసమే మనందరి వికాసం అని తెలిపారు.

# తాండూరులో నేడే సాయిబాబ మందిర వార్షికోత్సవం

## ఉదయం నుండే ప్రత్యేక పూజలు



తాండూరు మేజర్ న్యూస్ (మే 26)ః తాండూరు పట్టణ సమీపంలోని కొకట్ రోడ్డు మార్గంలో ఉన్న శ్రీ షిర్డీ సాయిబాబా దేవాలయం 11వ వార్షికోత్సవం వేడుకలు నేడు సోమ వారం నుండి ప్రారంభం కానున్నాయి. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని తెల్లవారుజాము నుండే మేలుకొలుపు హారతి ఉదయం ఆరు గంటల నుంచి 9గంటల వరకు హోమం మూల విరాట్టు కు భక్తులచే పాలాభిషేకం తదితర పూజా కార్యక్రమాలు చేయనున్నట్లు ఆలయ పూజారులు తెలిపారు. ప్రతి ఏటా మాదిరిగానే ఈ సరి కూడా సాయిబాబా దేవాలయం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరుపనున్నట్లు వారు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించండి అని వారు పేర్కొన్నారు.

# ఘనపూర్‌లో గుర్రం హల్ చల్



పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తున్న రాఘవేందర్ గౌడ్

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మే 26)ః
కుల్కచర్ల మండల పరిధిలోని ఘనపూర్ గ్రామంలో గుర్రం హల్ చల్ సృష్టించింది. విచ్చలవిడిగా తిరుగుతూ దగ్గర వచ్చిన వారిని గాయాలు చేసింది. గుర్రం దాడిలో గాయపడిన వ్యక్తులు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. కాగా గ్రామస్తులతో కలిసి పరిగి నియోజకవర్గ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు రాఘవేంద్ర గౌడ్ శనివారం కుల్కచర్ల మండలం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గ్రామంలో తిరుగుతున్న గుర్రంను గ్రామ పరిసరాలలో తిరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

# రోగ నిరోధక శక్తి గర్భిణీలకు అవశ్యం

**- 'టీకా' తో రోగనిరోధక శక్తి - అంటు వ్యాధుల నుంచి ఉపశమనం - అపోలో క్రెడిల్ చిల్డ్రన్స్ హాస్పిటల్, (కొండాపూర్), సీనియర్ కన్సల్టెంట్, ప్రసూతి గైనకాలజిస్ట్ డాక్టర్ హరిత రామ్**



Dr Haritha Ram
Senior Consultant, Obstetrics & Gynecologist,
Apollo Cradle & Children's Hospital, Kondapur.

హైదరాబాద్,మేజర్ న్యూస్ :గర్భిణీలకు రోగ నిరోధక శక్తి అనేది అత్యంత ఆవశ్యకం. రోగ నిరోధక శక్తి ఉంటేనే తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉంటారు. అందుకే గర్భిణీలకు టీకాలు వేస్తుంటారు. ఈ టీకాలు బిడ్డ పుట్టక ముందు తీసుకునే జాగ్రత్తలలో చాలా కీలకమైన అంశం. ఇది తల్లి, పుట్టబోయే బిడ్డను అంటువ్యాధుల నుంచి గర్భం స్త్రీ రోగ నిరోధక వ్యవస్థపై ప్రభావం చూపుతుంది. గుండె, ఊపిరితిత్తులపై ప్రభావం ఉండటం చేత అంటు వ్యాధులకు ఆస్కారం ఉంటుంది. ఇది తల్లి, శిశువుకు తీవ్రమైన అనారోగ్య సమస్యలకు దారితీస్తుంది. ముందుగా జన్మించడం, తక్కువ బరువుతో జన్మించడం ఉంటాయి. 'టీకా' రోగ నిరోధక శక్తిని అందించడం ద్వారా ఈ ప్రమాదాలను తగ్గిస్తుంది. ఇది పిండానికి రోగనిరోధక శక్తిని ఇస్తుంది.గర్భ ధారణ సమయంలో టీకాలు వేయడం

గర్భిణులు కొన్ని వ్యాధులకు గురవుతారు. ఎందుకంటే, రోగనిరోధక వ్యవస్థ పెరుగుతున్న పిండానికి అండగా ఉంటుంది. అంటువ్యాధులు తీవ్రమైన సమస్యలకు గురి చేస్తాయి. గర్భధారణ సమయంలో టీకాలు వేయడం వల్ల తల్లులలో తీవ్రమైన వ్యాధులను నివారించవచ్చు. నవజాత శిశువుకు ముందస్తు రక్షణను కూడా అందిస్తుంది.

గర్భధారణ సమయంలో సిఫార్సు వేసే టీకాలు

ఇన్ఫ్లుఎంజా టీకా

గర్భిణులకు ఇన్ఫ్లుఎంజా టీకా సిఫార్సు చేయబడుతుంది. ఎందుకంటే, గర్భధారణ సమయంలో ఇన్ఫ్లుఎంజా తీవ్రంగా ఉంటుంది. ఈ టీకా గర్భం ఏ దశలోనైనా వేయవచ్చు. ఇది సురక్షితమైనది. అనేక దశాబ్దాలుగా మిలియన్ల మంది గర్భిణులకు వేయబడుతుంది.

టీడీఏపీ టీకా

టెటానస్, డిఫ్తీరియా, పెర్టుసిస్ (కోరింత దగ్గు) నుంచి రక్షణకు ఈ టీకా వేయనున్నారు. ఈ టీకా గర్భధారణ సమయంలో చాలా ముఖ్యమైనది. పెర్టుసిస్ అనేది నవజాత శిశువులకు చాలా ప్రమాదకరం. గర్భధారణ సమయంలో టీకాలు వేయడం, ప్రత్యేకంగా 27, 36 వారాల మధ్య పిండానికి రక్షణగా ఉంటుంది. ఇది నవజాత శిశువుకు టీకాలను స్వీకరించడానికి తగినంత వయస్సు రాకముందే రోగ నిరోధక శక్తిని అందిస్తుంది.

కోవిడ్-19 టీకా..

కోవిడ్-19 తీవ్రత దృష్ట్యా ముఖ్యంగా గర్భిణులకు టీకాలు వేయాలని గట్టిగా సిఫార్సు చేశారు. గర్భధారణ సమయంలో కోవిడ్ 19 టీకాలు సురక్షితంగా, ప్రభావవంతంగా ఉంటాయి. తీవ్రమైన అనారోగ్యం, ఆసుపత్రిలో చేరడం, ప్రతికూల గర్భధారణ ఫలితాలను నిరోధించడంలో సహాయపడనున్నాయని అనేక అధ్యయనాలు చెప్పాయి.

ప్రెగ్నెన్సీ సమయంలో నివారించాల్సిన టీకాలు

ఎంఎంఆర్ (తట్టు, గవదబిళ్ళలు, రుబెల్లా) వ్యాక్సిన్, వరిసెల్లా (చికెన్‌పాక్స్) టీకా వంటి లైవ్ వైరస్‌లను కలిగి ఉన్న వ్యాక్సిన్‌లు పిండానికి ప్రమాదం కారణంగా సిఫార్సు చేయరు. అందువల్ల ఈ సమయంలో ఈ టీకాలకు దూరంగా ఉండటం ఉత్తమం.

భద్రత, సమర్థత

వైద్యులు సిఫార్సు చేసిన టీకాలు భద్రతకు, సమర్థతకు భరోసా ఇస్తాయి. సైడ్ ఎఫెక్ట్ అంతగా ఉండవు. ఒకవేళ ఉన్నా తాత్కాలికమైనవే. ఇంజెక్షన్ దగ్గర పుండ్లు పడడం, జ్వరం ఉంటాయి.

అవగాహన అవసరం

గర్భిణులు టీకాలపై అవగాహన కలిగి ఉండాలి. ఆరోగ్య కార్యకర్తలు వ్యాక్సిన్‌లతో కలిగే ప్రయోజనాలు, నష్టాలపై అవగాహన కల్పించాలి. అపోహలను తొలగించడంలోనూ శాస్త్రీయ ఆధారాల ఆధారంగా భరోసా ఇవ్వడంలోనూ కీలకంగా ఉండాలి.

ప్రభుత్వ మార్గదర్శకాలు, ప్రజారోగ్య ప్రభావం

నియోనాటల్ టెటానస్‌ను నివారించడానికి టెటానస్ టాక్సాయిడ్ (టీటీ), పెర్టుసిస్, టెటానస్, డిఫ్తీరియా నుంచి రక్షణకు ఈ టీకాతో సహా గర్భధారణ సమయంలో నిర్దిష్ట టీకాలు వేయాలని భారత ప్రభుత్వం సిఫార్సు చేస్తుంది. ఇన్ఫ్లుఎంజా, కోవిడ్ 19 టీకాలు ఈ ఇన్‌ఫెక్షన్‌లతో సంబంధం ఉన్న తీవ్రమైన ఫలితాల నుంచి రక్షించడానికి సూచించబడ్డాయి. ఈ మార్గదర్శకాలు ప్రపంచ ప్రజారోగ్య సిఫార్సులకు అనుగుణంగా ఉంటాయి. బిడ్డ పుట్టక ముందు తీసుకునే జాగ్రత్తలలో భాగంగా ప్రతి గర్భిణి ఈ టీకాలు వేసుకోవాలి. మార్గదర్శకాలకు కట్టుబడి ఉండటం వల్ల ప్రసూతి, నవజాత శిశు అనారోగ్యాల నుంచి కాపాడవచ్చు. నివారించగల వ్యాధుల నుంచి మరణాలను గణనీయంగా తగ్గించవచ్చు. నవజాత శిశువులకు ఆరోగ్యం, మహిళలకు సురక్షితమైన గర్భాలకు ఆస్కారం ఉంటుంది.

## ఘనంగా పూర్వవిద్యార్థుల సమ్మేళనం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 26): మాడ్గుల మండలం కొత్త బ్రాహ్మణపల్లి పునిత గైతాను ఉన్నత పాఠశాల 2001-02 ఎస్సెస్సి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా వివిధ ఉద్యోగాలు, వ్యాపారాల్లో రాణిస్తున్న పూర్వవిద్యార్థులంతా పాఠశాల ఆవరణకు చేరుకొని తమకు విద్యాబుద్ధులు నేర్పించిన గురువులు సూధిని జయచంద్రారెడ్డి, చంద్రారెడ్డి, కరుణ, జ్యోతి, జగన్, బాలశౌరి, కరుణాకర్, రామాచారిలకు పాదపూజ నిర్వహించి పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. అనంతరం తమ పాఠశాల రోజులను గుర్తుచేసుకుంటూ ఉదయం నుండి సాయంత్రం వరకు ఉత్సాహంగా , ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు మేరావత్ రవి, డాక్టర్ భూపాల్‌నాయక్, గోపాల్‌నాయక్, సుకుమార్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, మహ్మద్ ఖాసీం, చంద్రమౌళి, దినేష్‌రెడ్డి, అంజనేయులు, పావని, స్వప్న, శ్రీవాణి, వసంత పాల్గొన్నారు.

## తుర్కయంజాల్‌లో జోరుగా కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలు

### తూ.. తూ.. మంత్రంగా నోటీసులతో చేతులెత్తేస్తున్న అధికారులు

**మొదటిపేజీ తరువాయి...** అక్రమ షెడ్డు నిర్మాణాలు జరుపుతున్న, సంబంధిత అధికారులకు సమాచారం వచ్చిన, అక్రమ నిర్మాణాలపై పల్ కథనాలు వచ్చిన అధికారులు మాత్రం చర్యలు తీసుకునే పాపాన పోలేదు అని స్థానికులు అధికారులపై తీవ్రంగా మండిపడుతున్నారు.అదే విధంగా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నత అధికారులు నిరంతరం రాకపోకలు కొనసాగించే సాగర్ రహదారికి ఇరువైపులా ఎలాంటి అనుమతులు లేకుండా అధికారుల కళ్ళేదుటే అనేక భారీ కమర్షియల్ నిర్మాణాలు చేపట్టిన, అటు హెచ్ఎండిఏ అధికారులు కానీ, ఇటు మున్సిపల్ అధికారులు కానీ ఎలాంటి చర్యలు తీసుకోకుండా అందిన కాడికి దోచుకొని అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని, మున్సిపల్ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారని , కిందిస్థాయి టౌన్ ప్లానింగ్ సిబ్బంది ఉన్నతాధికారులకు అక్రమాలపై సరైన నివేదిక ఇవ్వడంలో కూడా టౌన్ ప్లానింగ్ సిబ్బంది చేతివాటం ఉందన్నట్టుగా స్థానికుల్లో విమర్శలు గుప్పుమంటున్నాయి.మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో నిర్మాణంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ సెల్లర్ కి కావాల్సిన అనుమతులు లేకపోయిన అధికారులు మాత్రం తమకేమి పట్టని వైఖరిలో చోద్యం చూడటంలో ఆంతర్యం ఏమిటని, నిర్మాణాదారులు నిర్మించే అక్రమ నిర్మాణంలో అధికారుల చేతివాటం భారీగా ఉన్నట్టు పల్ విమర్శలు వినిపించడంలో ఆంతర్యామేమి లేదనే అనొచ్చని పలువురు స్థానికుల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి .గతంలో అక్రమ నిర్మాణాలను గుర్తించిన అధికారులు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది ప్రభుత్వ నోటీసు బోర్డులను ఏర్పాటు చేసి కూల్చివేతలు జరిపారు.అనంతరం రాత్రికి రాత్రే యదవిదిగా నిర్మాణదారులు తమకు అడ్డెవరన్నట్టు నిర్మాణాలు కొనసాగిస్తున్న అధికారులు మాత్రం తమకేమి పట్టదన్నట్టుగా వ్యవహరించడం విడ్డురంగా ఉందని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై, పార్కుల కబ్జాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# గంజాయి, డ్రగ్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో నిర్మూలించాలి

## డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్




కూకట్ పల్లి మేజర్ న్యూస్ :భావితరాలకు మార్గదర్శకంగా ఉండాల్సిన నేటి యువత గంజాయి ఊబిలో చిక్కుకొని వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ అన్నారు. కూకట్ పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆదివారం సతీష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి రాష్ట్ర నాయకుడు ఆనగంటి వెంకటేష్, మేడ్చల్ జిల్లా నాయకుడు శ్రీకాంత్, మండల కార్యదర్శి చైతన్య రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ నేటి విద్యార్థులు, యువత నిర్ణీత లక్ష్యాలతో ముందుకు సాగాల్సిన వారని, కాగా నేడు గంజాయికి బానిసలుగా మారుతున్నారని ఆ విధంగా ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా ఆల్కహాల్ తరవాత ఎక్కువ మంది గంజాయికి వ్యసనపరులుగా మారుతున్నారని అందులో ముఖ్యంగా యువత ఉన్నారన్నారు. వారి పిల్లల భవిష్యత్తు ఎంటో తెలియని స్థితిలో తల్లిదండ్రులు కొట్టుమిట్టాడుతున్నారని ఆయన వాపోయారు. రాష్ట్రంలో గంజాయిని నిర్మూలించే విషయంలో ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేసినప్పటికీ గంజాయి విక్రయదారులు రెచ్చిపోతున్నారని అన్నారు. ఇటీవలి కాలంలో గంజాయితో పట్టుబడ్డ నిందితుల్లో ఎక్కువగా విద్యార్థులు ఉండటం మరింత కలవ రపాటుకు గురిచేస్తోందని అని అన్నారు. భావితరం గంజాయి ఊబిలో కూరు కుపోతోందని తెలియ జేశారు. తొలుత ఆ మత్తుకోసం, అనంతరం దాని ద్వారా ధనం సంపాదించడానికి అడ్డదారులు తొక్కుతూ నేటి యువత తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసు కుంటటూ తల్లిదండ్రులకు తీరని శోఖాన్ని మిగులుస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం గంజాయిని నిర్మూలించడంలో ఉపేక్షించక మత్తు పదార్థాలను నిర్మూలించేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి చర్యలు చేపట్టి భావితరాలకు బంగారు భవిష్యత్తును నిర్మించాలని డివైఎఫ్ఐ డిమాండ్ చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీమాన్, ఉపాధ్యక్షులు మల్లేష్, నరేష్ సహాయ కార్యదర్శి వంశీ, అభి, రాజు, కోశాధికారి బన్నీ, కమిటీ సభ్యులు టైని, సాయి సాగర్, అనిల్ సాయికుమార్, మురళీ, లక్ష్మణ్, రాజేందర్, రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ లేని జీవితం భారతదేశంలో ఊహించుకోలేం





# హెచ్ఎంఎటి భవనంలో ఘనంగా ఎన్.వి. శ్రీనివాస రావు స్మారకోపన్యాసం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :హెూమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ( హెచ్.ఎం.ఎ.టి ) వారి ఆధ్వర్యంలో రామకృష్ణ హెూమియో స్టోర్స్ మరియు ఫార్మాస్యూటికల్ సంస్థల మార్గదర్శి శ్రీ ఎన్.వి. శ్రీనివాస రావు స్మారకోపన్యాసం ఘనంగా నిర్వహించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో హెచ్.ఎం. ఏ.టి. అధ్యక్షుడు డా. కె. గోపాలకృష్ణ స్వాగతోపాన్యాసం చేస్తూ.. దివంగత శ్రీనివాస రావు హెూమియోపతి వైద్య అభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హెూమియోపతి వైద్యాన్ని పరిచయం చేసిన కొందరిలో మొదటి వరుసలో ఉంటారని గుర్తు చేశారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డా. జి. దుర్గాప్రసాద్ రావు సంస్థ నిరంతర వైద్య కార్యకలాపల గురించి వివరించారు. రామకృష్ణ హెూమియో స్టోర్స్ %డ% ఫార్మాస్యూటికల్ సంస్థల అధినేతలు అందిస్తున్న సహాయ సహకారాలు హెూమియో వైద్య అభివృద్ధికి ఎంతగానో దోహద పడుతున్నాయని అన్నారు. వారి కుటుంబ సభ్యులు వాసుదేవ రావు , నవీన్ , శ్రీమతి సుధ మరియు న్యాపతి కుటుంబ సభ్యులందరికీ ఈ సందర్భంగా ధన్యవాదములు తెలిపారు.ఆగ్రా నుండి సీనియర్ హెూమియోపతి వైద్యుడు ప్రో. డా. ప్రదీప్ కుమార్ గుప్తా క్యాన్సర్ చికిత్సలో హెూమియోపతి వైద్య ఫలితాలపై జూమ్ ద్వారా ప్రసంగిస్తూ తన అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి హెచ్.ఎం. ఏ.టి. సహాయ కార్యదర్శి డా.గౌతం రాళ్ళబండి , ఇతర కార్యవర్గ సభ్యులు , డా. సాయి శృతి , డా. హర్షిత ఊరే , డా. చాముండేశ్వరి పాల్గొన్నారు.

### మధుమేహం, దాని వల్ల తలెత్తే సమస్యల మీద పోరాటంపై

# డయాబెటిస్ ఎక్స్ పో లో హైదరాబాద్ ప్రజలకు వివరించిన డాక్టర్ వి.మోహన్

సోమాజిగూడ/మేజర్ న్యూస్: మధుమేహం, దాని వల్ల తలెత్తే సమస్యల మీద పోరాటంపై డయాబెటిస్ 2024 ఎక్స్ పో లో హైదరాబాద్ ప్రజలకు అవగాహన లో భాగంగా డాక్టర్ వి.మోహన్ తన అనుభవాలను పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా, సమాజానికి తమ గణనీయమైన సహకారాన్ని, సేవలను, వివిధ రంగాలకు చెందిన ప్రముఖ వైద్యులు మరియు రోగులను లెజెండ్స్ ఆఫ్ హైదరాబాద్ అవార్డులు, డయాబెటిస్ వారియర్స్ అవార్డుతో సత్కరించారు.డాక్టర్ మోహన్స్ డయాబెటిస్ స్పెషాలిటీస్ సెంటర్లో జరిగిన ఈ కార్యక్రమంలో డయాబెటాలజీ రంగంలో తన అపారమైన సేవలు అందించిన ప్రొఫెసర్ బి.కె. సహాయని జీవితకాల సాఫల్య పురస్కారంతో సత్కరించారు. మధుమేహ వ్యాధిని తగ్గించడం, జీవనశైలి మార్పుల గురించి అవగాహన కల్పించడం అనే తన ఆశయంలో భాగంగా డాక్టర్ మోహన్స్ డయాబెటిస్ స్పెషాలిటీస్ సెంటర్ (డిఎండిఎస్సీ) నగరంలో అతిపెద్ద డయాబెటిస్ ఎక్స్ పోను ప్రారంభించి, ఆతిథ్యం ఇచ్చింది. 10,000 మందికి పైగా పాల్గొన్న ఈ ఎక్స్ పోలో ప్రముఖ వైద్యులు, ప్రముఖ డయాబెటాలజిస్టులు, రోగులు మధుమేహ ముందస్తు నివారణ చర్యలు, వ్యాధి నిర్వహణలో సంభవిస్తున్న తాజా సాంకేతిక పురోగతుల గురించి తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ మోహన్స్ డయాబెటిస్ స్పెషాలిటీస్ సెంటర్ చైర్మన్ మరియు చీఫ్ డయాబెటాలజిస్ట్, ప్రపంచ ప్రసిద్ధి చెందిన డయాబెటాలజిస్ట్ డాక్టర్ వి. మోహన్, డాక్టర్ మోహన్స్ డయాటిటిస్ స్పెషాలిటీస్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.ఎం. అంజన, ఇతర ప్రముఖుల సమక్షంలో భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి. రమణ, ఏసియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రోఎంటరాలజీ మరియు ఎఐజి హాస్పిటల్స్ హైదరాబాద్ చైర్మన్ మరియు గ్యాస్ట్రోఎంటరాలజీ చీఫ్ అయిన డాక్టర్ డి. నాగేశ్వర్ రెడ్డి, డాక్టర్ రెడ్డీస్ ల్యాబరేటరీస్ చైర్మన్ శ్రీ కె. సతీష్ రెడ్డి ప్రారంభించారు.ఈ



కార్యక్రమంలో, సీనియర్ డయాబెటాలజిస్ట్, హైదరాబాద్ ఉస్మానియా వైద్య కళాశాల డిపార్ట్ మెంట్ ఆఫ్ మెడిసిన్ మాజీ ప్రొఫెసర్, అధిపతి ప్రొఫెసర్ బి.కె. సహాయ్ ని డయాబెటాలజీ రంగంలో ఆయన అందించిన అపారమైన సేవలను గుర్తిస్తూ జీవితకాల సాఫల్య పుర, కారంతో డాక్టర్ మోహన్స్ డయాబెటిస్ స్పెషాలిటీస్ సెంటర్ సత్కరించింది. తదనంతరం, హైదరాబాద్ కు చెందిన సీనియర్ డయాబెటాలజిస్ట్ లనూ, వివిధ రంగాలకు చెందిన ప్రఖ్యాత వైద్యులను, అలాగే స్థిరమైన సంకల్పాన్ని ప్రదర్శించిన డయాటెటిస్ రోగులను గుర్తించి- లెజెండ్స్ ఆఫ్ హైదరాబద్ మరియు డయాబిటిస్ వారియర్స్ అనే రెండు విశిష్టమైన అవార్డులతో డాక్టర్ మోహన్స్ డయాటెటిస్ స్పెషాలిటీస్ సెంటర్ గౌరవించింది. తమ అద్భుతమైన పనితీరు ద్వారా మధుమేహ సంరక్షణ, అవగాహనపై శాశ్వతమైన ప్రభావాన్ని సృష్టించిన హైదరాబాద్కు చెందిన ఆరోగ్య సంరక్షణ నిపుణులు, పరిశోధకులు, సామాజిక కార్యకర్తలను కూడా ఈ అవార్డుల ద్వారా గుర్తించడం జరిగింది.

# హార్ట్ ఫుల్ నెస్ యొక్క కన్హ శాంతి వనాన్ని సందర్శించిన మధ్యప్రదేశ్ సిఎం మోహన్ యాదవ్



హైదరాబాద్, మేజర్ న్యూస్ : మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ శనివారం హైదరాబాద్ శివార్లలోని హార్ట్‌ఫుల్‌నెస్ ప్రధాన కార్యాలయమైన కన్హ శాంతి వనాన్ని సందర్శించారు.ఈ కేంద్రంలో జరిగిన అన్ని అభివృద్ధి పనులను చూసేందుకు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్, కుటుంబ సభ్యులు కన్హా శాంతి వనాన్ని సందర్శించడం ఇది మొదటిసారి.అతనికి ప్రపంచంలోని అతి పెద్ద ధ్యాన కేంద్రం చూడటమే కాకుండా, భారతదేశం అంతటా అంతరించిపోతున్న దేశీయ వృక్ష జాతులను సంరక్షిస్తూ, ప్రచారం చేస్తున్న ప్రపంచ స్థాయి టిష్యూ కల్చర్ ల్యాబ్‌ను చూపించారు. హార్టీకల్చర్ - బయోచార్ ఉపయోగించి పెరిగిన మొక్కల విస్తృత శ్రేణిని ప్రదర్శించే నర్సరీ మరొక హైలైట్.హార్ట్‌ఫుల్‌నెస్ యొక్క స్థిరమైన అభ్యాసాల సేకరణ ద్వారా కూడా ఈ సందర్శన గుర్తించ బడింది. మధ్యప్రదేశ్ ప్రభుత్వం హార్ట్ ఫుల్ నెస్ తో కలిసి పనిచేయడం ఇది మొదటిసారి కాదు. మధ్యప్రదేశ్ ప్రభుత్వం వివిధ జిల్లాలు, పట్టణాలలో అనేక హరితహారం కార్యక్రమాలతో ముందుకు వచ్చింది. మధ్యప్రదేశ్‌లోని నషా విముక్తి కేంద్రం డీ అడిక్షన్ డ్రైవ్‌లపై పనిచేస్తుంది. ప్రాణాహుతి ద్వారా హార్ట్ ఫుల్ నెస్ ధ్యానం ప్రత్యేకించి ప్రత్యేకమైనది, ఇది ధ్యానం యొక్క అత్యంత అందుబాటులో ఉండే రూపం , అందువల్ల మధ్యప్రదేశ్ ప్రభుత్వ దృష్టికి సమలేఖనం చేయబడింది. “మధ్యప్రదేశ్‌లోని ప్రతి ఇంట్లో ధ్యాన అభ్యాసాన్ని బోధించడం, తద్వారా ప్రతి ఒక్కరూ తమలో సమతుల్యత (సంతులన్) కలిగి ఉంటారు”. మోహన్ యాదవ్ మాట్లాడుతూ “ఇది కన్హ శాంత్ వనానికి నా తొలి సందర్శన, దాజీ యొక్క చురుకైన మార్గదర్శకత్వంలో ఇక్కడ చేపట్టిన పనులు నన్ను ఎంతగానో ఆకట్టుకున్నాయి. హార్ట్ ఫుల్ నెస్ - మధ్యప్రదేశ్ ప్రభుత్వం అసోసియేషన్ యొక్క డీ అడిక్షన్ డ్రైవ్‌లు, సమాజంలోని అన్ని వర్గాల కోసం మెడిటేషన్ క్యాంపెయిన్‌లతో చాలా ముందుకు వచ్చాయి, తద్వారా ప్రతి ఒక్కరూ వారి నుండి ఉచితంగా ప్రయోజనం పొందుతారని అన్నారు.

# నాది స్వప్నం కాదు సమరం పుస్త కావిష్కరణ



సోమాజిగూడ/మేజర్ న్యూస్ : సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఇంద్ర పాల శ్రీనివాస్ తాజా కవితా సంపుటి నాది స్వప్నం కాదు సమరం పుస్తకాన్ని అతడి చిన్న నాటి తెలుగు ఉపాధ్యాయులు వి. కృష్ణయ్య గారు ఆవిష్కరించారు. ఆదివారం జరిగిన ఈ ఆవిష్కరణ సభ లో ప్రముఖ దిగంబర కవి నగ్న ముని, కవులు దెంచనాల,మునాసు వెంకట్, ఏనుగు నరసింహా రెడ్డి, అంబటి సురేంద్ర రాజు, రమణ జీవి, తాడి ప్రకాష్, ప్రముఖ విమర్శకుడు సామిడి జగన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ ఆవిష్కరణ సభ లో దిగంబర కవి నగ్న ముని మాట్లాడుతూ ఇంద్ర పాల శ్రీనివాస్ ఒక నిర్భయ కవి అని, మహా కవి, గొప్ప కవి అనే స్థానాలను పక్కన పెడితే ఇంద్ర పాల శ్రీనివాస్ గొప్ప మహా కవి అన్నారు.ఏనుగు నరసింహ రెడ్డి మాట్లాడుతూ ఈ కాలపు అత్యద్భుత కవి ని కళ్ల ముందర చూస్తున్నందుకు గర్వం గా ఉంది అన్నారు.అతని వాక్య నిర్మాణమే అత్యంత శక్తి వంత మైనది అన్నారు అసుర మాట్లాడుతూ ఇంద్ర పాల శ్రీనివాస్ నిరాలంకరణ కవి అని అనామకుడి గా ధర్మాగ్రహణ చేస్తున్న కవి అని నేటి సమాజానికి ఇంద్రపాల శ్రీనివాస్ లాంటి కవులు ఎంతో అవసరం ఉంది అన్నారు.

## బిమ్స్‌టెక్ చార్టర్ అమలు ప్రాంతీయ సహకారాన్ని పెంచుతుంది




హైదరాబాద్, మేజర్ న్యూస్ : బిమ్స్‌టెక్ చార్టర్ అమలు ప్రాంతీయ సహకారాన్ని మెరుగు పరుస్తుంది. ఈ దశ సభ్య దేశాలకు మైలురాయిగా నిలుస్తుంది.చార్టర్ అన్ని సభ్య దేశాలకు కలిసి పనిచేయడానికి చట్టపరమైన, సంస్థాగత ఫ్రేమ్‌వర్క్‌ను అందిస్తుంది, తద్వారా సభ్యుల మధ్య సమన్వయాన్ని మెరుగు పరుస్తుంది.బే ఆఫ్ బెంగాల్ ఇనిషియేటివ్ ఫర్ మల్టీ-సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్ చార్టర్ ఇటీవల మే 20 నుండి అమల్లోకి వచ్చింది, గ్రూపింగ్ మొదటిసారిగా రూపొందించబడిన 27 సంవత్సరాల తర్వాత. బిమ్స్‌టెక్‌లో భారత్‌తో పాటు శ్రీలంక, బంగ్లాదేశ్, మయన్మార్, థాయిలాండ్, నేపాల్, భూటాన్ ఉన్నాయి.గత సంవత్సరాల్లో,బిమ్స్‌టెక్ ను ప్రాంతీయ సహకారానికి వేదికగా మార్చడానికి భారతదేశం గట్టి ప్రయత్నాలు చేసింది.ఈ విషయంలో, విదేశాంగ మంత్రి డాక్టర్. ఎస్. జైశంకర్ '%శ%'లో వ్రాశారు, బిమ్స్‌టెక్ చార్టర్ యొక్క అమలు సంపన్నమైన, శాంతియుత, స్థిరమైన పొరుగు దేశంగా భారతదేశం యొక్క నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది.బిమ్స్‌టెక్ భారతదేశం యొక్క నైబర్‌హుడ్ ఫస్ట్, యాక్ట్ ఈస్ట్ విధానాలను ప్రతిబింబిస్తుందని ఆయన అన్నారు. విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ చార్టర్ అమలును ముఖ్యమైనదిగా అభివర్ణించారు. ఇది ఇతర దేశాలతో బిమ్స్‌టెక్ భాగస్వామ్యాన్ని పెంచుతుందని అన్నారు. ఇది కొత్త సభ్యులను గ్రూప్‌లోకి అంగీకరించడంలో కూడా సహాయపడుతుంది. వాస్తవానికి, మార్చి 30, 2022న కొలంబోలో జరిగిన ఐదవ బిమ్స్‌టెక్ సమ్మిట్‌లో అందరు బిమ్స్‌టెక్ సభ్యులు చార్టర్‌పై సంతకం చేశారు. అయితే ప్రతి దేశం పత్రాన్ని ఆమోదించిన తర్వాత మాత్రమే ఇది అమలులోకి వస్తుంది. ఈ ప్రక్రియ చివరకు ఏప్రిల్ 2024లో పూర్తయింది. బిమ్స్‌టెక్ దేశాలలో ప్రపంచ జనాభాలో 22 శాతం మంది నివసిస్తున్నారు. దాదాపు %వి%3.6 ట్రిలియన్ల సంయుక్త స్థూల జాతీయోత్పత్తి కలిగి ఉన్నారు. బంగాళాఖాతం చుట్టూ ఉన్న ఏడు దేశాల మధ్య మెరుగైన సహకారం కోసం ఈ చార్టర్ పటిష్టమైన చట్టపరమైన, సంస్థాగత ఫ్రేమ్‌వర్క్‌ను ఏర్పాటు చేస్తుంది.



కాప్రా, మేజర్ న్యూస్.. మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోనీ హెచ్ బీ కాలనీ ఫేజ్-2 లో తాగునీరు, డ్రైనేజీ సమస్య పరిష్కారానికి ఆదివారం కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ పర్యటించారు. . అనంతరం కాలనీవాసులు లేవనెత్తిన సమస్యలపై సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ మున్సిపల్ సిబ్బందికి మరియు జలమండలి శాఖకు సమన్వయం చేస్తూ ముందు ముందు కూడా నా నుంచి పూర్తి సహకారం ఉంటుందని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కె.వెంకటాచారి, సలహాదారులు కె.చంద్రమోహన్ ఉపాధ్యక్షులు పిఎన్. జగదీశ్వర్, ఎస్. భువనచంద్ర, ప్రధాన కార్యదర్శి ఆర్. వి.సాంబశివరావు, సంయుక్తకార్యదర్శులు యు. ఈశ్వరరావు, పి.వెంకటేశం, ఈ.రామచంద్రారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ రమేష్ బాబు, కే.మధుబాబు, డి సురేష్, కోశాధికారి టి.నరేందర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, లక్ష్మి మరియు కాలనీవాసులు పాల్గొన్నారు

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## ● నాటి గురువులతో పూర్వ విద్యార్థులు

మోమిన్ పేట్ మేజర్ న్యూస్ (మే 26): మోమిన్ పేట్ మండల పరిధిలోని మేకవనం పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 1999-2000 సంవత్సరం పదవ తరగతి చదివిన విద్యార్థినీ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతీతిగ మేకవనంపల్లి పిఎసియస్ చైర్మన్ మరియు డిసిసిబి డైరెక్టర్ అంజిరెడ్డి హజరై మాట్లాడుతూ 25 సంవత్సరాల తరువాత 10 వ తరగతి చదివిన విద్యార్థులు కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు దాదాపు 25 సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. నాడు పాఠశాలలో గడిపిన మధుర స్మృతులను, జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుని సంతోషంగా గడిపారు. ఇక్కడ చదవిన విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి గొప్ప స్థాయిలో స్థిరపడ్డారు. నాడు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సాదరంగా ఆహ్వానించారు. ఉపాధ్యాయులు 25 సంవత్సరాల తరువాత తమను పిలించి ఇంతటి తీపి జ్ఞాపకాలను తిరిగి ఆస్వాదించేలా చేయడం, ప్రతి విద్యార్థి ఉన్నత స్థానంలో ఉండడం చాలా సంతోషంగా ఉందనారు. ప్రతి విద్యార్థి పట్టుదల, క్రమశిక్షణతో పేద విద్యార్థులకు విద్యాబోధన అందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. ఇదే విధంగా గత సంవత్సరాలుగా చదువుకున్న విద్యార్థులందరికీ తమవంతుగా గురువులను గౌ ం ౕ వి ం చి కృతాజ్ఞాభివందనములు తెలియజేసే బాధ్యత ఉందన్నారు. అనంతరం పూర్వ వి ద్యా ర్ ్థ ల ు గ ు ర ు వ ు ల న ు శా ల ు వా ల ు , పూలవ ాలలతో ఘనంగా సన్మానించి వె ు వె ాంటోలన ు అందజేశారు. ఈ కార్యక్రమంలో. ఎచ్ ఎం మాదవరెడ, ( బ ౕ హ ్ ం , సత్యనారాయణ రెడ్డి, రాజప్ప, ప్రభాకర్, బలవంత్ రెడ్డి, సూదాకర్ రెడ్డి, వేణుమాధవ్, నర్సింలు, సుదరాణి, సుకన్య, రుక్మరెడ్డి, శీను, అనంతయ్య, ఖదీర్, సతీష్, విఠల్, వెంకటేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.



# సిఈఐఆర్ పోర్టల్ అప్లికేషన్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## తలకొండపల్లి ఎస్సై శ్రీకాంత్

తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మే 26) : ఆధునిక సాంకేతి పరిజ్ఞానం ద్వార ఏర్పాటు చేసిన సిఈఐఆర్ పోర్టల్‌ను సెల్‌ఫోన్ బాదితులు ఉపయోగించు కోవాలని తలకొండపల్లి ఎస్సై ఎ శ్రీకాంత్ తెలిపారు. తలకొండపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒక వ్యక్తి పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ను పోలీసులు సిఈఐఆర్ పోర్టల్ సహాయం ద్వారా కనుగొని ఆదివారం బాధితుడికి సెల్ ఫోన్‌ను అప్పగించారు. తలకొండపల్లి ఎస్సై శ్రీకాంత్ వివరాల ప్రకారం అమన్‌గల్లు పట్టణానికి చెందిన మహేష్ గత కొన్ని రోజుల క్రితం మల్లప్ప గుట్ట జాతరకు వచ్చి తిరిగి ఆమన్‌గల్లుకు వెళుతుండగా మార్గం మధ్యలో సెల్ ఫోన్ పోయింది. సెల్ఫోన్ పోగొట్టుకుని మహేష్ తలకొండపల్లి పోలీసుల సహకారంతో సీఈఐఆర్ పోర్టల్లో దరఖాస్తు చేయగా తలకొండపల్లి కానిస్టేబుల్ జాషువా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా సీఈఐఆర్ పోర్టల్ ద్వారా సెల్ఫోన్ను స్వాధీనం చేసుకుని మహేష్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ జాషువాను ఎస్సై శ్రీకాంత్ అభినందించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలు ఎస్సై ఎ శ్రీకాంత్ మాట్లాడు తూ ప్రజలు ఎవరైనా తమ సెల్ఫోన్ చోరీకి గురైనా, పోయినా www.ceir.gov.in వెబ్‌సైట్‌లోకి వెళ్లి పూర్తి వివరాలను సీఈఐఆర్ పోర్టల్‌లో పొందుపరచినట్లైతే మీరు పోగొట్టుకున్న సెల్ ఫోను కనుగొనడానికి వీలుగా ఉటందన్నారు. ప్రతి ఒక్కరు సిఈఐఆర్ అప్లికేషన్ను ఉపయోగించుకోవాలని ఎస్సై శ్రీకాంత్ కోరారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ జాషువా, మహేష్, గఫార్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



మహేష్‌కు సెల్ ఫోన్‌ను అప్పగిస్తున్న కానిస్టేబుల్ జాషువా

# క్లీన్ ప్రెస్ డ్రై క్లీన్ షాప్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు



మణికొండ, మేజర్ న్యూస్ (మే 26): మణికొండ మున్సిపల్‌లోని పరిధిలోని భాగ్యలక్ష్మి కాలనీ మరియు ఓయు కాలనీ పరిధిలో క్లీన్ ప్రెస్ డ్రై క్లీన్ నూతనంగా ఏర్పాటుచేయగా ముఖ్యఅతిథిగా దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డ్రైక్లీన్ యజమానులు విశాల్‌కుమార్, భరత్, సందీప్, రాజుతో పాటు మున్సిపల్ బిజెపి అధ్యక్షులు సి.బీరప్ప, మాజీ ఎంపిటీసి ఎమ్. రాఘవరెడ్డి, కో అప్షన్ మెంబర్ జె.సిద్దప్ప మరియు యువ మోర్చా నాయకులు శివ తదితరులు పాల్గొన్నారు.



# మల్లాపూర్‌లో పిడుగుపాటు

## పెంట్ హౌస్ ధ్వంసం



బాలాపూర్ మేజర్ న్యూస్ (మే 26): మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 14 వ డివిజన్ మల్లాపూర్ గ్రామంలో బొడ్రాయి సమీపంలో ఉన్న కుక్కల దశరథ్ గృహానికి పెంట్ హౌస్ పైన ఒకేసారి పెద్ద శబ్దం రావడంతో ఏం జరిగిందని ఇంటి యజమాని పైకి వెళ్లి చూడగా బిల్డింగ్ మూడో ఫ్లోర్ ముందు భాగం చివరి భాగం మొత్తం ధ్వంసమైనది అని తెలుసుకున్నారు. కింద ఇటుక పెల్లిళ్లు కూలి ఉండగా పిడుగు పడిందని నిర్ధారించుకున్న ఇంటి యజమాని దశరథ్. అదృష్ట శాతం ఎవ్వరికి ఎలాంటి ప్రమాదం జరగలేదని ఊపిరి పీల్చుకున్న గ్రామస్తులు.



# అలోక పాఠశాలను ప్రారంభించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



పాఠశాలను ప్రారంభిస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

వికారాబాద్, మేజర్‌న్యూస్ (మే 26): వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని సాకేత్ నగర్ లో అలోక పాఠశాల నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొని రిబ్బన్ కట్ చేసి పాఠశాల నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ మేరకు ముఖ్య అతిథులను పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి, వికారాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ చిగులపల్లి మంజుల రమేష్, వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుసుధాకర్ రెడ్డి, యువ నాయకులు వెంకట్ రెడ్డి, పాఠశాల యాజమాన్యం సతీష్, ప్రిన్సిపల్ గీతా జోషి తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల కుటుంబానికి అండగా ఉంటాం

## ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మే 26): కార్యకర్తల కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటామని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్ గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్త పగడాల భీమయ్య మృతి చెందడంతో స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తను అందుబాటులో లేకపోవడంతో మండల పార్టీ అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి అంత్యక్రియల నిమిత్తం 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కార్యకర్తల కుటుంబాన్ని కంటికి రెప్పల కాపాడుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షర్ఫోద్దిన్, పార్టీ నాయకులు బాలయ్య, జిల్లాల పెంటయ్య, చిట్యాల రాములు, జిల్లాల చంద్రయ్య, గుండా బాలకృష్ణ, చిట్యాల చంద్రయ్య, వేముల రాములు, సోషల్ మీడియా ఇంఛార్జి భీమ్ భాస్కర్, నాయకులు చిన్న పులింగ వెంకటేష్, పడగల వెంకటయ్య, కారోబార్ యాదయ్య, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఈదురు గాలుల బీభత్సం....

## చెట్టు మీద పడి ఇద్దరు వ్యక్తులు దుర్మరణం



మృతుడు నాగిరెడ్డి రాంరెడ్డి



మృతుడు దనుంజయ

కీసర,మేజర్ న్యూస్(26):ఆదివారం సాయంత్రం భారీ ఈదురు గాలులకు చెట్టు విరిగిపడిన సంఘటనలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన దుర్ఘటన కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే యాదాద్రి - భువనగిరి జిల్లా, బొమ్మలరామారం మండలానికి చెందిన నాగిరెడ్డి రాంరెడ్డి ( 60 ), ధనుంజయ (44) ఇద్దరు కలిసి బొమ్మలరామారం నుంచి కీసర మీదుగా షామీర్పేటకు వెళ్తున్నారు.ఈ సమయంలో భారీ ఈదురు గాలులు, వర్షం పడుతుండడంతో తిమ్మాయిపల్లి సమీపంలో రోడ్డు ప్రక్కన ఉన్న భారీ వృక్షం కూలీ ద్విచక్ర వాహనంపై పడింది. ద్విచక్ర వాహనం పైన ఉన్న నాగిరెడ్డి రామిరెడ్డి అక్కడికక్కడే మృతి చెందగా, ధనుంజయకు తీవ్ర గాయాలు అయ్యాయి. 108 వాహనంలో ధనుంజయను నగరంలోని శ్రీకర ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ధనుంజయ మృతి చెందాడు. ఈ మేరకు కీసర పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.